

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 31 జులై 2025






కానరాని అటవీ శాఖ అధికారులు

# కలప అక్రమ రవాణాకు అడ్డేది?

వాల్టా చట్టానికి తూట్లు

యథేచ్ఛగా కలపను ఇటుక బట్టీలకు తరలింపు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. టన్నుల కొద్దీ కలప ఇటుక బట్టీలకు తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు, బొలెరో వాహనాలు, లారీల్లో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ప్రతిరోజూ రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది. అధికారుల చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేని పక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి వసూళ్లు చేసుకుంటున్నారని. విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు మిగతా 2లో..











గృహ నిర్మాణ రంగంలో

# పురోగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గృహ నిర్మాణ రంగంలో పురోగతి సాధించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, పూతలపట్టు, జీడి నెల్లూరు, చిత్తూరు అర్బన్, నియోజకవర్గాల ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రణాళికలో పేర్కొన్న లక్ష్యాలను సాధించడంలో అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో హౌసింగ్ డిఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మిగతా 2లో..




# కలప అక్రమ రవాణాకు అడ్డేది?

మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అడవులను రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ,రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను, గుట్టలను, అడవులలో ఉన్నటువంటి చెట్లను నరికి వేస్తూ ఇటుక బట్టీలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు.



**ఊళ్లలోకి వస్తున్న జంతువులు..**

చెట్లను నరికివేయడం, అడవులను ధ్వంసం చేస్తుండటంతో జంతువులు ఆసరా కోల్పోయి ఊళ్లలోకి వస్తున్నాయి. నిత్యం చిరుతలు, ఎలుగుబంట్లు ఊళ్లలో సంచరిస్తున్న విషయాలు పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ఇక అడవి పందులు, జింకలు, దుప్పిలు, నెమళ్లు మేత కోసం పంటపొలాలవైపు వస్తున్నాయి. అడవులు నాశనం చేయడంతోనే ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆధునిక యంత్రాలను వినియోగించి గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ వాహనాల్లో తరలిస్తున్నారు.

**కాసులు కురిపిస్తున్న దందా**

వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికిదండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**దళారులపై చర్యలు తీసుకోవాలి**

మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు చెట్ల ఆవశ్యకతను వివరించాలి. చెట్లను నరికివేసిన కారణంగా భవిష్యత్తులో మరిన్ని కరువు కాటకాలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా చెట్లను సంరక్షించాలి.

## భూ ఆక్రమణ పై పోలీసులకు ఫిర్యాదు

**కుప్పం, మేజర్‌న్యూస్:** తమ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నించి దాడి చేశారని కుప్పం మండలం, మంకలదొడ్డి పంచాయతీకి చెందిన రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..మంకలదొడ్డి పంచాయతీ ములకలపల్లికి చెందిన మునుస్వామి, నారాయణస్వామి, చంద్రమౌళి అనే ముగ్గురుతో పాటు మరి కొంతమంది భూములను కుప్పం పట్టణానికి చెందిన ఒక బంగారు వ్యాపారి ఆక్రమించుకునేందుకు పలుమార్లు దాడికి పాల్పడుతున్నారని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. తాజాగా 18న శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులును వేసుకొని ఆ వ్యక్తి మా పొలాల పైకి వచ్చి మోటరు, స్టార్టర్లను ధ్వంసం చేశారని ఫిర్యాదుల పేర్కొన్నారు. గతంలో ఇద్దరికీ భూ తగాదాలు ఉన్నాయని దాన్ని మనసులో పెట్టుకొని వారు దాడి చేశారని పిర్యాదులో వారు ఆరోపించారు.సదురు వ్యక్తి నుంచి తమకు ప్రాణహాని ఉందని తమను పోలీసులే కాపాడి న్యాయం చేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.



## గృహ నిర్మాణ రంగంలో పురోగతి సాధించాలి

మొదటిపేజీ తరువాయి

గృహ నిర్మాణ అధికారులు క్రమం తప్పకుండా స్థల సందర్శనలు నిర్వహించి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అదనపు ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. జిల్లా అంతటా మొత్తం 73,098 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది, వీటిలో 52 880 ఇల్లు పూర్తి చేయడం జరిగింది, 20,218 22,756 ఇళు ్ల నిర్మాణం పనులు పూర్తి కావలసి ఉన్నది, మిగిలిన ఇళ్లు త్వరితగతిన పూర్తి కావలసి ఉన్నది సంబంధిత అధికారులు లబ్ధిదారులతో చర్చించి వారి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు నిర్మాణం జరుగుతున్న నివాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఇతర విభాగాల లోని వారి సహచరులతో కలిసి పనిచేయాలని కలెక్టర్ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. రేపటి రోజున కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, హౌసింగ్ అధికారులతో, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పూజకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన అర్చకులు

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ ధ్వజస్తంభ పూజకు విచ్చేయాలని ఆలయ అర్చకులు స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని ఆహ్వానించారు. పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఆయన్ను కలసి ఆలయ మర్యాదలతో సన్మానించి ఆహ్వానించారు. వచ్చే నెల 7న ధ్వజస్తంభానికి ఎంపిక చేసిన 60 అడుగుల టేకుమాను పట్టణానికి తీసుకురావడం జరుగుతుందని ఈ సందర్భంగా శాస్త్రోక్తంగాపూజా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ పూజా కార్యక్రమానికి తప్పకుండా విచ్చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన్ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను వారు అందించారు.



## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జూలై 30వ తేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, జూలై 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి రైల్వే స్టేషన్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ ద్వారా ప్రగతి సంస్థ తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు స్టేషన్స్ లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌తో కలిసి ఫ్లాట్ ఫార్మ్ రైళ్లల్లో ప్రయాణికులకు పాంప్లెట్స్ పంచిపెట్టి మానవ అక్రమ రవాణా పైన అవగాహన కలిగించడమైనది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ అధ్యక్షత వహించడమైనది. ముఖ్య అతిథి గా మహిళా డీఎస్పీ శ్రీలత , ప్రొఫెసర్ డి సాయి సుజాత, ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీసీపీఓ శివ శంకర్ ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవంపై స్టేకు హోల్డర్స్ సమన్వయ సమావే శం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీలత మాట్లాడుతూ పిల్లలు మహిళలు ఈ అక్రమ రవాణా లో చిక్కుకుని అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. మానవ అక్రమ రవాణా వల్ల కలిగే నష్టాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారికి విధించే కఠిన శిక్షల గురించి వివరించారు. సైబర్ నేరగాలని తప్పించుకోవడానికి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సమాచారం అందించాలని తెలియజేశారు. ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాటా ్లడుతూ మానవ అక్రమ రవాణా సమాజంలో తీవ్రమైన నేరమని, ఇది ఒక వ్యాపారంగా మారిందని, దీనివల్ల అనేక మంది యువతీ యువకులు తన జీవితాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రగతి సంస్థ సిబ్బంది జానపద పాటలతో చదువు యొక్క గొప్పతనాన్ని, పిల్లల ఎదుగుదలను వారి నైపుణ్యాన్ని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిడిపిఓస్ శాంతి దుర్గ, సుధారాణి, కృష్ణవేణి, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్పిఎఫ్ ఎస్సై రామకృష్ణ రెడ్డి సిబ్బంది , ఎం ఎల్ ఎస్ ఏ నుండి అడ్వకేట్ వజ్రాల చంద్రశేఖర్, ఏ ఎల్ ఎస్ ఓ చంద్రశేఖర్ నాయుడు, పాస్ డైరెక్టర్ బాలకృష్ణ, మాస్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సునంద, విన్స్ డైరెక్టర్ ఆర్. మీరా, ప్రగతి సంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ దేవేంద్ర, పరివర్తన ప్రెసిడెంట్ అమరనాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రమణ మరియు సిబ్బంది, ఆధార్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎంఎస్ రఫీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య, , కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మధు కుమార్ లత ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ పాల్గొన్నారు.

## ఎంఈఓల నియామకం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

జిల్లాలో పలు మండలాలకు ఎంఈఓలను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో దొరవారిసత్రం ఎంఈఓ-1గా సూళ్లూరుపేట ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కే కొండయ్యను, కోట మండల ఎంఈఓ-1గా పెళ్లకూరు ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జి శిరీషను, నాయుడుపేట ఎంఈఓ-1గా సత్యవేడు బాలుర ప్రభుత్వ పాఠశాలలో గ్రేడ్-2 హెచ్ఎం కే మాధవిలత కళ్యాణిని, పెళ్లకూరు ఎంఈఓ-1గా పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న బి వెంకటేశ్వర్లును, తడ ఎంఈఓ-1గా సత్యవేడు బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న కేజే వేము లును, వాకాడు ఎంఈఓ-1గా సత్యవేడు బాలుర ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న టి అనందంను, వెంకటగిరి ఈఎంఓ-1గా పాకాల ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొండయ్య నాయుడును నియమించారు.

## ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై శిక్షణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్**

రామచంద్రా పురం మండలంలోని సి రామాపురం లో గల శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల ఆలయ ఆవరణలో సంఘ సభ్యులకు, ఆర్ వై ఎస్ ఎస్ కార్యకర్తలకు బుధవారం ఎస్ పి ఎం యు హెచ్ ఆర్ ఆడిట్ గుంటూరు ప్రధాన కార్యాలయ జండర్ డి. శ్రీకర్,ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులను సంఘంలో చేరకమునుపు ఉన్న పరిస్థితులు, సంఘంలో చేరిన తర్వాత సంఘ ఉపయోగాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు విధానంతో కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యం చక్కగా ఉంటుందని చెప్పారు. అనంతరం క్యాడర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి, హెచ్ఆర్ వాణి, ఆర్ వై ఎస్ ఎస్ కార్యకర్తలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అర్హులకు 22,30,783 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు. ప్రజా ప్రతినిధులు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## స్వామిత్వ రెండో విడత సర్వేపై శిక్షణ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఆగస్టు 1వతేదీ నుండి స్వామిత్వ రెండో విడత సర్వేపై బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని శ్రీ శక్తి భవనంలో ఈవోపీఆర్డీ జనార్దన్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని 16 గ్రామ పంచాయితీలలోని 21 రెవిన్యూ గ్రామాలలో గ్రామ కంఠ భూముల సర్వేకు జనార్దన్,శిక్షణ పొందిన సర్వేయర్లు మహిధర్, గోవర్దన్ లు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్ సహాయకులు, సర్వేయర్లు,మహిళా సంరక్షణ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

## అపెక్స్‌లో న్యాయ సహాయంపై అవగాహన



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని 16వ నంబర్ జాతీయ రహదారిపై ఉన్న అపెక్స్ పరిశ్రమలో బుధవారం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జెడ్జి బివి.సులోచన రాణి, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి గీతా కుమారి, ఎస్సై సురేష్ బాబు, ప్యానల్ అడ్వకేట్స్ అరవ పార్వతయ్య, మహబూబ్ బాషా, అపెక్స్ పరిశ్రమ హెచ్.ఆర్ మేనేజర్లు శైలజ, షరీఫ్, పి.ఆర్.ఓ మోహన్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వల్లిపేడు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. బుధవారం సాయంత్రం వల్లిపేడు గిరిజన కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతంలో జంతువుల వేట మంచిది కాదని అందులోనూ విద్యుత్ పెడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. ఆ కేసుల్లో ఇరుక్కుంటే కఠిచర్యలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణ, గృహనిర్మాణ శాఖ ఎఇ కరీముల్లా, విఆర్ఓ పురందర్‌రజనీష్, మహిళా పోలీస్ శశి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూరల్ పరిధిలో మహిళ అనుమానస్పద మృతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రూరల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఐదో వీధి వద్ద భాను అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు రూరల్ సిఐ కిషోర్‌కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు ఇచ్చిన సమాచారం మహిళ మృత దేహాన్ని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రెండవ పట్టణం గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న ఈమె వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. మృతురాలు షేక్ సాహెరా భాను సమాచారం తెలిసిన వాళ్ళు పోలీసులకు తెలిపాలని కోరారు. మృత దేహానికి పంచనామా నిర్వహిస్తే కారణాలు తెలిసే అవకావం ఉందని తెలిపారు. శవ పంచనామా నిమిత్తం మృత దేహాన్ని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు గ్రామీణ ఎస్ఐ మనోజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవడానికి మరోసారి అవకాశం



**నగరి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లే-ఔట్ రెగ్యులరైజేషన్, పీనలైజేషన్ కు సంబంధించి గతంలో జారీచేసిన జిఓ ఎంఎస్ నం 10, తేదీ: 08.01.2020ను సవరిస్తూ తాజాగా జిఓ ఎంఎస్ నం 134, 3. 26.07.2025 విడుదల చేసింది ఈ ఉత్తర్వుల ప్రకారం, 2025 జూన్ 30 లోపు అనధికార లే-ఔట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను రెగ్యులైజ్ చేసుకోవడానికి మరోసారి అవకాశం కల్పించారు. ప్రభుత్వం పేర్కొన్న విధంగా, ఈ ఉత్తర్వు విడుదలైన తేదీ నుండి 90 రోజులలోగా, అంటే 2025 అక్టోబర్ 24 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాసు దారులు పురపాలక శాఖ నిబంధనలకు అనుగుణంగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు పటిష్టమైన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకోసం పురపాలకసంఘం వెబ్ సైట్ లేదా టౌన్ ప్లానింగ్ విభాగము వారిని సంప్రదించవలసిందిగా నగరి పురపాలకసంఘం కమిషనరు కెవి. కృష్ణారెడ్డి తెలిపారు. నగరి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్లాట్లను చట్టబద్ధం చేసుకోవలసినదిగా అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డిగ్రీ కాలేజ్ సమీపంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ ను ఎంపీడీవో ఎంపీడీవో చంద్రమౌళి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు . హాస్టల్ సిబ్బందితో హాస్టల్ లోని విద్యార్థుల హాజరు, ఉదయం పిల్లలకు వడ్డించు అల్పాహారమును పరిశీలించారు.పిల్లలకు వడ్డించు ఆహారము విషయంలో ప్రతిరోజు హాస్టల్ సిబ్బంది పరిశుభ్రత తప్పక పాటించాలని తెలిపారు. తదుపరి హాస్టల్ విద్యార్థులతో కలిసి ప్రతిరోజు క్రమశిక్షణతో మెలగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతిరోజు ఉదయం 5గంటలకే నిద్రలేచి చదువుకొని జీవితంలో మంచిగా ఎదగాలని తెలియచేశారు. హాస్టల్ వార్డెన్ లేదా సిబ్బందితో ఏవయినా సమస్యలు ఉన్నాయా.. మొదలగు విషయముల గురించి విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇస్రో ప్రయోగం విజయవంతం కావడంతో తిరుపతిలో సంబరాలు



**తిరుపతి క్రైం మేజర్‌న్యూస్:** జిఎస్ఎల్‌వీఎఫ్ 16 రాకెట్ ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో విజయవంతంగా కక్షలోకి ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో తిరుపతిలో బిజెపి టిడిపి నాయకులు జాతీయ జెండాలు చేతబట్టి సంబరాలు నిర్వహించుకున్నారు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి తెలియని ఇస్రో తన విజయ పరంపరను కొనసాగిస్తుందని కొనియాడారు. వాతావరణ పరిశీలన కోసం పంపిన నిసార్ ఉపగ్రహం విజయవంతంగా కక్షలోకి చేరడం గర్వంగా ఉందన్నారు ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు మరియు కూటమి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, గుండాల గోపీనాథ్ ఏవన్ మస్తాన్ జయంతి కుమార్ జగదీష్, లోక ప్రభాకర్ నాయుడు నాన్నయ్య ఆచారి,కేశవులు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి సిద్దేంద్ర శర్మ కోటేశ్వరరావు సునీల్ కుమార్ స్వామితదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అడ్డుకొనేందుకు సహకరించండి

**- చిత్తూరు దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగ సౌజన్య వినతి**



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** మానవ అక్రమ రవాణాను అడ్డుకునే దుకు తమకు సహకరించాలని చిత్తూరు ' దిశ ' పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య కోరారు. ఈ మేరకు బుధవారం ఉదయం స్థానిక రైల్వేస్టేషన్‌లో రూరల్ ఎడ్యుకేషన్ అండ్ లిబర్టీ సంస్థ (రియల్) ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు తమ స్టేషన్ పరిధిలో బాల్య వివాహాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం కొందరు యువతులను పలు రకాలుగా మోసగించి, వారిచే వెట్టిచాకిరి చేయించుకోవడం, అవయవాలను విక్రయించడం, వ్యభిచార కూపాలకు విక్రయించడం జరుగుతోందన్నారు. దీన్ని అరికట్టేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తమకు సహకరించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి ఒక్కరూ తమ మహిళలకు అతి తక్కువ ఖర్చుతో లభించే సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. జిల్లా సహాయ కార్మికాధికారి రాజయ్య మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్లో పిల్లల సంరక్షణ విభాగాలు ఉంటాయని, ఆ విభాగాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలలు, యువతుల విక్రయాలు, బాల్యకార్మిక వ్యవస్థపై 1098 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చన్నారు. చిత్తూరు రైల్వే స్టేషన్ రైల్వే రక్షక దళం అధికారి జగదీష్ మాట్లాడుతూ కొంత మంది యుక్తవయసు యువతులు, పెళ్లయిన మహిళలు మోసగాళ్ల విసిరే ఉచ్చుల్లో పడి ఇబ్బందులు పాలవుతున్నారని, అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇందుకు సంబంధించి తమ రైల్వే స్టేషన్లోని 139 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపవచ్చన్నారు. చిత్తూరు రైల్వే స్టేషన్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, మానవ అక్రమరవాణా తదితర అసాంఘిక కార్యక్రమాలపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం అధికారి శివకుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలను అడ్డుకోవడం, మానవ అక్రమ రవాణాన్ని ఎదుర్కోవడం వంటి అంశాలపై తమ శాఖ అప్రమత్తంగా ఉందన్నారు. అనంతరం రియల్ సంస్థ జిల్లా అధ్యక్షులు రామారావుతో పాటు, ఆ సంస్థ ప్రతినిధులు ప్రసంగించారు. ఈ క్రమంలోనే ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై రియల్ సంస్థ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ హనీషా, రియల్ సంస్థ కమ్యూనిటీ సోషియల్ వర్కర్స్ ఆఫీజాబేగం, జయశ్రీ, జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాధారాణి, రైల్వే స్టేషన్ లోని ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నిత్యబాబు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నిత్య బాబు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.చిత్తూరు ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ సీఐగా పనిచేసిన శ్రీనివాసరావు చిత్తూరు మహిళా పోలీసుస్టేషన్కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన సీఐ నిత్య బాబు ,చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఏస్. ఐ లు మల్లికార్జున,చందన ప్రియ మరియు ఏఎస్ఐ లు,పోలీస్ స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. సిఐ నిత్య బాబు మాట్లాడుతూ...ప్రజలందరికీ తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు కృషి చేస్తానని, ప్రజలు తమ వంతుగా సహకరించాలని కోరారు.

## అత్యవసర వైద్యసేవలపట్ల పీఎంపీలు అవగాహన కలిగిఉండాలి

**- డాక్టర్ ఎస్.రాఘవేంద్ర**



**గూడూరు, మేజర్‌న్యూస్:** అత్యవసర వైద్య సేవలపై పిఎంపి(ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్)లు అవగాహన కలిగి ఉండాలని మూత్రపిండ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఉదయం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) గూడూరు-నాయుడుపేట డివిజన్ ఉపాధ్యక్షులు చిరమన సాయిమురళి అధ్యక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు, మాయాబజారు రోడ్ లోని కెవి హాస్పిటల్స్ సమావేశ మందిరంలో కిడ్నీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ పై అవగాహన సదస్సు జరిగినది. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ మూత్రపిండ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాఘవేంద్ర మాట్లాడుతూ పీఎంపీలు మూత్రపిండ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేసి కిడ్నీ వ్యాధి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ట్రబుల్కు సంబంధించి పిత్తాశయంలో రాళ్ళు, కడుపునొప్పి, పసరికలు/కామెర్లు, ఊబకాయం, మలబద్ధకం, రక్తపు వాంతులు, కడుపులో నీరు చేరడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, మింగడంలో ఇబ్బంది కలగడం లాంటి సమస్యలు ఉన్నవారు వెంటనే వైద్యున్ని సంప్రదించి, వ్యాధి నిర్ధారణ చేసుకుని మందులు వాడుకుంటూ, బలమైన పౌష్టికాహారం తీసుకుంటూ, తాజా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు తీసుకుంటున్నట్లయితే వ్యాధి ప్రబలకుండా ఉంటుందని తెలియజేశారు. అనంతరం పీఎంపీ నాయకులు డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ రాఘవేంద్ర, కె.వి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ కీర్తిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ ఏవో వెంకటేశ్వర్లు, డివిజన్ పిఎంపి నాయకులు సి సాయిమురళి, షేక్ కరీముల్లా, సాంసన్, పి చంద్రమోహన్, టి శంకరమ్మ డి కవిత తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మునిరత్నం రెడ్డి సేవలు ఎనలేనివి-మాజీ డిప్యూటీ సీఎం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం పచ్చికాపలం మహాభారతం ధర్మకర్త డాక్టర్ మునిరత్నం రెడ్డి సేవలు ఎనలేనివని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. బుధవారం డాక్టర్ మునిరత్నం రెడ్డి కర్మ క్రియలకు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి హాజరైచిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూడాక్టర్ మునిరత్నం రెడ్డి డాక్టర్ గా ప్రజలకు సేవలు అందించారని, మహాభారతం ధర్మకర్తగా కొనసాగి పలువురి మన్ననలు పొందడం జరిగిందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చేకూర్చారు. అదేవిధంగా సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూక తోటి రాజేష్ డాక్టర్ మునిరత్నం రెడ్డి కర్మ క్రియలకు హాజరై నివాళులర్పించారు.



# యువతకు నైపుణ్య శిక్షణ

**తిరుపతి జిల్లాలో ఇండస్ట్రీ 4.0 అమలుపై స్పష్టత**

**పార్లమెంటులో తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్నకు కేంద్రం సమాధానం**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆధునిక సాంకేతిక రంగాల్లో యువతకు నైపుణ్య శిక్షణ కోసం కేంద్ర బడ్జెట్లో ప్రవేశ పెట్టిన ఇండస్ట్రీ 4.0 అమలు కోసం తీసుకుంటున్న చర్యలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి బుధవారం లోక్‌సభలో వివరాలు కోరారు. ఆంధ్రప్రదేశ్ లో, ముఖ్యంగా తిరుపతి జిల్లాలో ఇండస్ట్రీ 4.0 ఆధారిత శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయా, ఐజర్, ఎస్వీ యూనివర్సిటీ, లేదా ఇతర నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు ఈ రంగాల్లో శిక్షణ అంచేందుకు ఎంపికయ్యాయా, తిరుపతి వంటి జిల్లాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ పరిశ్రమకు మద్దతు, ప్రోత్సాహకాలు ఇచ్చారా, ఇండస్ట్రీ 4.0, డిజిటల్ తయారీ వంటి జాతీయ కార్యక్రమాల ద్వారా తిరుపతి యువతకు ప్రత్యక్ష లాభాలు వచ్చేలా కేంద్రం ఎటువంటి ప్రణాళికలు రూపొందించిందో వివరాలు కావాలని కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖా సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ప్రోగ్రామ్ కింద 2.79లక్షలకు పైగా అభ్యర్థులను చేర్చుకుందని, ఈ కార్యక్రమం నాస్కామ్‌తో సహకారంతో నడుస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్, త్రీడి ప్రింటింగ్, సైబర్ సెక్యూరిటీ మొదలైన అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో అభ్యర్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం దీని లక్ష్యం పేర్కొన్నారు. ఇటీవల తిరుపతిలో




ఎంపి గురుమూర్తి కృషితో ఏర్పాటు చేయబడిన నైలెట్ కేంద్రాన్ని స్థాపించిన విషయం అందరికి విధితమే. ప్రస్తుతం తిరుపతి నైలెట్ కేంద్రంలో పైన పేర్కొన్న కోర్సులే కాకుండా పైథాన్ ప్రోగ్రామింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి కార్యక్రమాలను అందిస్తోందని తెలియజేసారు. తిరుపతిలోని సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ కేంద్రంలో స్థానిక ఐటి పరిశ్రమ, స్టార్టప్‌లు, వాటి వ్యవస్థాపకులకు ఇంక్యుబేషన్ సేవలతోపాటు పలు సేవలను అందిస్తోందన్నారు. భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్లు ఏర్పాటు చేసిందని ఇందులో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం, చెరివి గ్రామంలో, ఏర్పేడు మండలం, వికృతమాల గ్రామం, రేణిగుంట, ఏర్పేడు మండలాల పరిధిలోని తిరుపతి విమానాశ్రయం సమీపంలో, వైఎస్సార్ కడప జిల్లా, కొప్పర్తిలో సుమారు 62కంపెనీలు రూ.6,421 కోట్లతో 59,694 మంకి అదనపు ఉపాధి కల్పించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం 2021లో విశాఖపట్నంలో ఇండస్ట్రీ 4.0పై కల్పతరు సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ని స్థాపించింది. ఇప్పటివరకు, కల్పతరు 45 స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చిందని తెలియజేసారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.



బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో రాయలసీమ జోనల్ చైర్మన్ నాగరాజు, సినీ నిర్మాత దిల్ రాజు నటుడు అశోక్ కుమార్, కర్ణాటక సినీ నటుడు పునీత్‌రాజ్ కుమార్ భార్య అశ్విని, ఫోగ్రాం అడ్వైజర్ పెందుతివెంకటేష్, గాలి జనార్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తనయుడు హీరో కిరీటిలు వేర్వేరు గా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.





# శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో గాలి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనం కొరకు



కర్ణాటక రాష్ట్రం బళ్ళారి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నేతలు నాగమల్లి దుర్గాప్రసాద్. బాలాజీ రెడ్డి, ఖాదర్. గణేష్‌లు దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి ప్రసాదాలు అందజేశారు.

# ఏఎంసీ డైరెక్టర్‌గా బసవనూరు భాస్కర్

**జనసేన నాయకుడు ఎంపికపై హర్షం**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి, చిట్టమూరు మండలం కోతలగుంటకు చెందిన బసవనూరు భాస్కర్ ఎంపికయ్యారు. జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బసవనూరు భాస్కర్ ఏఎంసి డైరెక్టర్‌గా ఎంపిక కావడంపై జనసేన నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమిలో క్రియాశీలకంగా మారిన జనసేనకు నామినేటెడ్ పదవులలో స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన భాస్కర్ పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్,గూడూరు పిఓసి మోహన్,కూటమి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# పులివర్తి లక్ష్మీ భారతికి ఎమ్మెల్యే బొజ్జల శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తినాని మాతృమూర్తి పులివర్తి లక్ష్మి భారతి సంతాప కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# శుభ స్వీకరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి పులివర్తి లక్ష్మీ భారతమ్మ శుభ స్వీకరణ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి, పుష్పాంజలి ఘటించారు. ఈ సంతాప కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, భాను ప్రకాష్,



మురళీ మోహన్, భాష్యం ప్రవీణ్ కుమార్, దామచర్ల జనార్దన్‌లతో పాటు నరసింహ యాదవ్, కటారి హేమలత, శ్రీధర్ వర్మ, వసంత కుమార్, బాలాజీ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ కుటుంబ సభ్యుల బాధ్యత

**తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: డీఆర్ఓ మోహన్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్ఓ కే.మోహన్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమచట్టం-2007, ట్రాన్స్‌జెండర్ హక్కుల చట్టం 2019 అమలపై ఒక్క రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఏడి వినోద్ కుమార్, డీఎస్పీ సాయినాథ్, డిప్యూటీ కలెక్టర్ అనుపమ, డీఈఓ వరలక్ష్మి, సీనియర్ లాయర్ సుజాత, మహిళా విశ్వ విద్యాలయం అసోసియేట్ ప్రొఫెస్సార్ ఉమాదేవిలు పాల్గొన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల మధ్య సఖ్యత లేని కారణంగా వారి మధ్య వివాదాలు తలెత్తుతున్నాయన్నారు. శ్రీమంతుల కుటుంబాలో కూడా ఇటువంటి పరిస్థితి చూస్తున్నామన్నారు. తల్లితండ్రుల, వృద్ధుల సంరక్షణలో ఆయా కుటుంబ సభ్యుల బాధ్యత వహించాల్సి ఉందని, తల్లిదండ్రులతో సహా ఎవరైనా సీనియర్ సిటిజన్ తన స్వంత సంపాదన నుంచి లేదా అతని స్వంత ఆస్తి నుంచి తనను తాను కాపాడుకోలేక పోయినప్పుడు ప్రాథమికంగా ఆర్‌డిఓ అధ్యక్షతన ఉన్న ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయవచ్చునని, ఆర్‌డిఓ ద్వారా నోటీసులు అందించి విచారణ చేసి సమస్యను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందని, సామరస్యంగా పరిష్కారం కాని సమస్యలకు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వయోవృద్ధులను, తల్లిదండ్రులను, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కుమారుల పైన, కుమార్తెల పైన చట్టపరమైన చర్యలు చేపడుతామన్నారు. సీనియర్‌సిటిజన్, తల్లిందడ్రుల ఆహారం, వైద్యం, వసతి, తదితర ప్రాథమిక అవసరాలను నెరవెర్చలేని వారి వారసులకు తల్లిందడ్రులు సీనిరయర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం చట్టం 2007 ప్రకారం మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.5 వేల జరిమానా విధిస్తారన్నారు. సీనియర్ లాయర్ సుజాత మాట్లాడుతూ తల్లిందడ్రులు సీనిరయర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం కొరకు రాజ్యాంగంలో ఆర్టికల్ 41 ద్వారా చట్టాలు చేసుకునే అవకశముందన్నారు. ప్రతి నెల సీనియర్ సిటిజన్ల అవసరాల కోసం వారి వారసులు రూ.10వేలు గరిష్టంగా అందించాలని ఆదేశించిందన్నారు. మహిళా విశ్వ విద్యాలయం అసోసియేట్ ప్రొఫెస్సార్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ హక్కుల చట్టం 2019 ద్వారా ట్రాన్స్ జెండర్‌లకు హక్కులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని అమలు చేయడంలో జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ట్రాన్స్ జెండర్‌లను సామాజిక లింగ వివక్షత నుండి కాపాడాలన్నారు.



# బాంబు బెదిరింపు కాల్‌పై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో మాక్ డ్రిల్

### అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. శివానంద కిషోర్



**మేజర్‌న్యూస్, యాదమరి:** బాంబు బెదిరింపు కాల్స్‌పై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నందు బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. చిత్తూరు జిల్లా, యాదమరి మండలంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్ నందు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్.శివానంద కిషోర్ పోలీస్ బాంబు స్క్వాడ్ సిబ్బందితో ఏవైనా బాంబు బెదిరింపు కాల్స్ వస్తే ఎలా స్పందించాలి అనే దాని పై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మోక్ డ్రిల్ అనంతరం అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ బాంబు బెదిరింపు కాల్‌ను నిజమైనదిగా భావించి స్పందించాలి. ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితే వచ్చినా, సమర్థవంతంగా, శాస్త్రీయంగా స్పందించే విధంగా అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి ప్రాముఖ్యమైన స్థలాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండటమే లక్ష్యంగా మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తరహా డ్రిల్లులతో పోలీస్ సిబ్బంది స్పందన వేగాన్ని పరీక్షించడం, పరిష్కార సామర్థ్యాన్ని మెరుగుపరచడం, స్థానిక భద్రతా సిబ్బందికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యమని అన్నారు. ఈ డ్రిల్ ద్వారా శిక్షణ పొందిన సిబ్బంది రియల్ టైం ఇన్సిడెంట్లలో మరింత చురుకుగా స్పందించగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఐఓసీఎల్ వంటి కీలక స్థలాల్లో ఎప్పటికప్పుడు భద్రతా వ్యవస్థను పునఃపరిశీలిస్తూ, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి డ్రిల్స్‌తో పోలీసు సిబ్బందికి కాకుండా ఆ శాఖలతో కలిసి పనిచేసే ఇతర భద్రతా సిబ్బందికీ సమర్థవంతమైన అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ మోక్ డ్రిల్ నందు ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష, యాదమరి ఎస్ఐ ఈశ్వర్, యదమరి తాసిల్దార్ పార్థసారథి, ఐఓసీఎల్ సిటిఎం చీఫ్ టెర్మినల్ మేనేజర్ అరుణ్ ప్రసాద్, బీడీటీం, సిబ్బంది పాల్గొన్నారు.



## ముక్కంటి సేవలో రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ అనిల్ చంద్ర పునీత్ బుధవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. సతీ సమేతంగా శ్రీకాళహస్తి విచ్చేసిన ఆయనకు ఆలయ ఈఓ బాపిరెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు.

## ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.68కోట్లు

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గత నలభై రోజులుగా భక్తులు హుండీలో నగదు రూపంలో సమర్పించిన కానుకలు రూ.2,68,87,640 వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. కాగా 97.3 గ్రాముల బంగారం, 882.25 గ్రాముల వెండి, 117 అమెరికా కరెన్సీ, 48 మలేషియా, 3 సింగపూర్, 41 యూఏఈ, 3 ఆస్ట్రేలియా, 23 ఇతర దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు భక్తుల నుంచి లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపును ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి పర్యవేక్షించారు.

## డ్రైనేజీ కాలువల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 31వ వార్డులోని బొమ్మగుంట తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపిస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టి, దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మగుంటలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టి, త్రాగునీరు సరైన సమయంలో పంపిణీ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట 31వ వార్డు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డిసిపి ఖాన్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## వియ్యంపల్లిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

### సుపరిపాలన కార్యక్రమంలో ప్రజా సమస్యలు పరిష్కారం
### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 1 వవార్డు వియ్యం పల్లి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. శ్రీకాళహస్తి పట్టణం వివింపల్లిలొ గ్రీన్ పానెల్ కంపెనీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి పట్టణం వివిఎం.పల్లి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలు అభిప్రాయాలు తీసుకున్న శ్రీకాళహస్తి శాసన సభ్యులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి.విజయ్‌కుమార్. వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రంగినేని చెంచయ్య నాయుడు. నాయకులు కూలి సన్నీ డియల్. రామకృష్ణ. కయ్యూరు దిలీప్. పసల రవి. అధికారులు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సమాజ సేవలో భాగస్వాములు కండి

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక పరిధిలోని సికే.పల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యారాలుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చెందుతున్న పి.సునందమ్మని చిత్తూరు ఎమ్మెల్యే గురజాలజగన్ మోహన్ ఘనంగా సత్కరించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గడిచిన 38 ఏళ్ల పాటు ఉపాధ్యాయవృత్తిలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి మంచి పౌరులను అందించిన సునందమ్మను అభినందించారు. పదవీ విరమణ అనంతరం సమాజ సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శాలువతో సత్కరించి జ్ఞాపికను అందించారు.



## కశ్యప మహర్షి జ్ఞానకాండ గ్రంథం వైఖనస ఆరాధనలకు ప్రామాణికం

### కశ్యప మహర్షి జయంతి సభలో పండితుల ఉద్ఘాటన

**తిరుమల, మేజర్‌న్యూస్:** కశ్యప మహర్షి వారు అందించిన జ్ఞానకాండ గ్రంథం అసంఖ్యక వైఖనస ఆలయాలలో నిర్వహించే ఆరాధనలకు అత్యంత ప్రామాణికమని పండితులు పేర్కొన్నారు. తిరుమల ఆస్థాన మండపంలో శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ, టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం వైఖానస మహర్షి శిష్యులలో ఒకరైన కశ్యప మహర్షి తిరు నక్షత్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పండితులు ప్రసంగిస్తూ కశ్యప మహర్షి వారు అందించిన జ్ఞానకాండ గ్రంథం ఆలయ నిర్మాణానికి, భూ పరీక్ష, శంఖు స్థాపన, ఆలయ నిర్మాణ శైలి, మండప నిర్మాణం, విగ్రహ నిర్మాణం, ప్రతిష్టా విధానాలు వంటి సమగ్రమైన జ్ఞానం సమాజానికి అందించిందని తెలిపారు.సాకార, నిరాకార ఆరాధన విశేషాలను, విష్ణు పూజా మహిమను, పంచభూతాలైన భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశాలు ప్రశాంతంగా ఏ విధమైన వ్యత్యాసాలు లేకుండా లోకానికి అనుగ్రహం అందించే అద్భుత శాంతి విధానాలను సమగ్రంగా జ్ఞానకాండ గ్రంథంలో కశ్యప మహర్షి వారు వివరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఖానస సభ కార్యదర్శి శ్రీనివాస దీక్షితులు, విఖనస ట్రస్టు కార్యదర్శి ప్రభాకరాచార్యులు, వేంకటేశ్వర వేదవిజ్ఞాన పీఠం పండితులు శ్రీనివాస దీక్షితులు, టీటీడీ పురాణ పండితులు వాకాణి రామకృష్ణ, శేషసాయి, ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర పండితులు పాల్గొన్నారు.



## ప్రొహిబిషన్ క్సైజ్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పరిధిలోని పుత్తూరు ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్‌ను చిత్తూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయన ప్రాపర్టీ రికార్డులను పరిశీలించి, మద్యం, నాటు సారాయి నేరాల నిరోధం, చట్టాల అమలులో సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి నిర్వహణలో పాటించాల్సిన నియమావళిపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ బి.మురళి మోహన్, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.అంజద్ బాషా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం : ఆర్టీసీ డిపో మేనేజర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఆర్టీసీ డిపోలో అన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు అనుభవమైన డ్రైవర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ టి.కె.స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ధ్రువ పత్రాలను తీసుకొని నేరుగా కుప్పం డిపోకు రావాలని కోరారు. ఆర్టీసీ ఆన్ కాల్ డ్రైవరు కావాల్సిన ధ్రువపత్రాలు తీసుకొని నేరుగా కుప్పం డిపో మేనేజర్ కార్యాలయం నందు మరియు అసిస్టెంట్ మేనేజర్ (టి)ను కలవాలని తెలిపారు.డ్రైవర్లకు కావలసిన అర్హతలు:కనీస అర్హత పదవ తరగతి ఉండాలి.అన్ కాల్ ఎలాంటి ప్రమాదం చేసి ఉండకూడదు.డ్రైవింగ్ లైసెన్స్ ను కలిసి ఉండాలి. హెవీ డ్రైవర్ ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ ను పొంది 18 నెలలు పైబడి ఉండాలన్నారు. ఈ దరఖాస్తులలో కుప్పం పరిసర ప్రాంతాల వారికి ప్రాముఖ్యత ఇస్తారన్నారు. కుప్పం ప్రాంత అనుభవమైన డ్రైవర్ల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా శారీరకంగా దృఢంగా ఉండాలి, దృష్టి, వినికిడి బాగా ఉండాలి. రోడ్ రూల్స్, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు.పై తెలిపిన అర్హతలు కలిగిన వారు కుప్పం డిపో కార్యాలయం వారిని సంప్రదించవలసినదిగా డిపో మేనేజర్ టి.కె.స్వామి కోరారు.

## సుపరిపాలనలో 'తొలి అడుగు'.. ప్రజా సేవకు అనూహ్య స్పందన

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ 23 వ వార్డు 163బూత్ లో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.సూపర్ 6' హామీల అమలు, కీలక పథకాలు, ప్రాజెక్టుల పురోగతి, చేసిన అభివృద్ధి తదితర అంశాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. అంతేకాదు వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. గత ఏడాది చేసిన పనులను ప్రజల ముందుంచటంతో పాటు చేయబోతున మంచిపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమ టీటీడీ బోర్డ్ మెంబర్ వైద్యం శాంతారామ్, కుప్పం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, యూనిట్ ఇంచార్జ్ నాగరాజు ఇక్కడ మెంబర్ సతీష్ కుమార్, కో క్లస్టర్ శ్యాం, బూత్ కన్వీనర్ భరత్, వినయ్, తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బొమ్మేపల్లిలో పారిశుద్ధ్య పనులు తనిఖీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీ దేవళంపేటలో ఐవిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం బుధవారం తనిఖీ చేశారు. ఐ వి ఆర్ ఎస్ కార్యక్రమం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడారు. దేవళంపేటలోని గాండ్ల వీధులు తలెత్తిన డ్రైనేజ్ సమస్యను పరిశీలించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎంపీడీవో తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ప్రజా ప్రతినిధులు, డిజిటల్ అసిస్టెంట్ విద్యాసాగర్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ అమలుకు సీఎం చొరవ చూపాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ విభాగం ఇచ్చిన 57 మెమో ప్రకారం పాత పెన్షన్ను అన్ని విధాల అర్హులని పాత పెన్షన్ను కొనసాగించాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి వెంకట సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారికి పాత పెన్షన్ అమలు చేయకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కూడా ఇదే కేటగిరికి చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని హైకోర్టు కూడా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికైనా ముఖ్యమంత్రివర్యులు వెంటనే స్పందించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు.

## పాల ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని శాంతినగర్ కాలనీలో బుధవారంపాల ఆటో ఢీకొనడంతో వెంకటప్ప కుమారుడు నారాయణ(46) కు తలకు తీవ్రమైన గాయం కావడంతో గమనించిన స్థానికులు హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సలహా మేరకు మదనపల్లి ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు.

## మైత్రి కన్స్ట్రక్షన్ ఎండితో గుడిమల్లం మాజీ చైర్మన్



**ఏర్పేడు మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో బుధవారం వైజాగ్ మైత్రి కన్స్ట్రక్షన్ ఎండిని శ్రీ పరుశురామేశ్వర స్వామి ఆలయం కార్యనిర్వాహణాధికారి రామచంద్రారెడ్డి, మాజీ చైర్మన్ బత్తల గిరి నాయుడు కలిశారు. ఎండికి శ్రీ పరశు రామేశ్వర స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా దేవాలయంలో జరుగు నిత్య అన్నదానానికి తమ వంతు సహాయం చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి కచ్చితంగా సహాయం చేస్తామని తెలిపారు.

## నూతన అన్న క్యాంటీన్‌కు భూమి పూజ

**- ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్..**



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** పేదవాడు ఆకలి కేకలు వేయకుండా వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ పేరుతో బృహతర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడిపల్లిలో శాశ్వత అన్న క్యాంటీన్ భవనాన్ని నిర్మించడానికి బుధవారం ప్రభుత్వ విప్ డా. కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల సారం తనకెంతో ప్రీతిపాత్రమైన గుడిపల్లి మండలానికి శాశ్వత అన్న క్యాంటీన్ నిర్మించాలనే ఉద్దేశంతో 66 లక్షల రూపాయలతో అన్నా క్యాంటీన్ భవనాన్ని నిర్మించబోతుండడం ఎంతో సంతోషకరమని తెలిపారు.ముఖ్యంగా గతంలో సైకో పాలనతో పేదవాడి నోటి వద్ద కూడును లాగేసినట్టు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్న క్యాంటీన్ మూసి వేయడం ఎంతో దురదృష్టకరమైన పరిణామాలు చూశామని ఇటువంటి సంఘటనలో గత ప్రభుత్వం యొక్క సైకో పాలనకు నిదర్శనంగా నిలిచిందని,కానీ ఇప్పుడు తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను అందుబాటులోకి తేవడం పేదల కడుపును నింపడం ఎంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని తన సొంత ఆలోచనగా ప్రతినిత్యం పర్యవేక్షిస్తూ అన్న క్యాంటీన్లను సీఎం అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. అదేవిధంగా మండల అధ్యక్షులు బాబు నాయుడు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గుడిపల్లి ప్రజలను ఎప్పుడు ప్రత్యేకంగా చూసుకుంటారని వారి కోసం గుడిపల్లిలో అన్న క్యాంటీన్ భవనాన్ని నిర్మించడం ద్వారా ఎంతో మంది పేదవారికి ఆకలి తీర్చవచ్చని శాశ్వత భవనాన్ని నిర్మించడానికి నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందని దీనివలన చాలామందికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనాన్ని అందించగలమన్నారు. గుడిపల్లి మండల ప్రజల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ భవానీ చంద్రశేఖర్, మాజీ మండల అధ్యక్షులు హేమంబర్ గౌడ్, మాజీ ఎంపీపీ మునిరాజు, మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ ఇంచార్జ్ బెటప్ప నాయుడు, ఎస్ ఆర్ చంద్ర, రమేష్, భానుమూర్తి, సుబ్బు, సర్పంచులు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐ నిత్యబాబుకు ఘన సత్కారం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్)జిల్లా అధ్యక్షులు జాన్ బాబు, ఉపాధ్యక్షులు జ్ఞాన ప్రకాష్,ఈ.సి మెంబర్లు కరుణ కుమార్,లోకేష్ లు ఘనంగా సత్కరించారు.ఆయన అందిస్తున్న ప్రజా సేవ, నిష్కలంక విధి నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణలో చూపిస్తున్న కృషిని ప్రశంసిస్తూ, విలేకరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాన్ బాబు, జ్ఞాన ప్రకాష్‌లు మాట్లాడుతూ నిత్య బాబు సేవా ధోరణి పోలీస్ శాఖకు ఆదర్శంగా నిలుస్తోందని, ప్రజలతో నేరుగా కలసి ప్రజాసమస్యల పరిష్కారానికి పని చేస్తున్న విధానం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు విలేకరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.



## పాఠశాల స్థలం ఆక్రమణపై తహశీల్దార్‌కు ఫిర్యాదు





**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలం ఆక్రమణలకు గురైందని స్థానిక గ్రామస్తులు తహశీల్దార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు దాదాపు 30 ఏళ్ల క్రితం గ్రామస్తులు 5 ఎకరాల స్థలాన్ని ఐదుగురు రైతులు వద్ద నుంచి కొనుగోలు చేసి 1993లో జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించారు. పెద్దపంజాణి గ్రామానికి చెందిన కోనంగి నారాయణ అనే వ్యక్తి పాఠశాల స్థలాన్ని కబ్జా చేసి తన సొంత స్థలం అంటూ తప్పుడు రెవెన్యూ రికార్డులను తయారు చేయించుకుని పంచాయతీ అనుమతి లేకుండా లేఅవుట్లు వేసి ఐదుగురుకి ఇంటి జాగాలు విక్రయించినట్లు ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి సర్వే చేయించారు.సర్వేలో పాఠశాలకు సంబంధించిన స్థలం కబ్జా కు గురైందని సర్వేలో తేలింది. ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని పాఠశాల స్థలాన్ని కాపాడవలసిందిగా గ్రామస్తులు తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని తప్పుడు రెవెన్యూ రికార్డులను సృష్టించి ఇంటి స్థలాలను విక్రయించిన పై ఇంటి జాగాలు విక్రయించుకున్న బాధితులు తాము మోసపోయామని ఎస్ఐ ధనుంజయ రెడ్డికి ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్ చేయించిన స్థలానికి అమ్మిన వ్యక్తికి సంబంధం లేకపోవడంతో తాము మోసపోయామని పోలీసులను ఆశ్రయించారు. లక్షల రూపాయలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని తన సొంత స్థలంగా చూపెట్టి మోసం చేశాడని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం బాధితులు ఎస్సైను కోరారు.

## మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం ఏపీ గిరి జన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ ప్రభుత్వము గిరిజన బాలికల సంక్షేమం విద్యా పౌష్టికాహారం భద్రత కొరకు హాస్టల్ వసతికి పథకాలు అమలు చేస్తున్నారని విద్యార్థులు బాగా విద్య విద్యా అభ్యసించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా బాలబాలికలు అక్రమ రవాణాకు గురి అవుతూ ఉన్నారని ఇది అమా నుషమని తెలిపారు. పిల్లల హక్కులు తల్లిదండ్రులు పాత్ర ఉపాధ్యాయులు పాత్ర ప్రపంచవ్యాప్తంగా బాలలు రకరకాల హింసలు వేధింపులకు గురి అవుతున్నారని మనదేశంలో కూడా ఇటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అక్రమ రవాణా కారణాలు పేదరికం ప్రధాన సమస్యగా ఉందని వీరిలో లైంగిక వ్యాపారం 38 శాతం ఇళ్లల్లో బలవంతపు చాకిరి 28 శాతం బాలల బలవంతపు వెట్టిచాకిరి ఏడు శాతం ఉందన్నారు. సమస్యలు ఏర్పడినప్పుడు స్నేహితులను ఉపాధ్యాయులను తల్లిదండ్రులను సంప్రదించాలని ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు 10 9 8 100 181 వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంజూష కో కన్వీనర్ రామచంద్రయ్య మాట్లాడారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రథమ పౌరుడికి అవమానం..? ఆలయ కమిటీ నిర్లక్ష్యం!

**- ప్రోటోకాల్ పాటించని ధర్మరాజుల తిరునాల ఉత్సవ ఆహ్వానపత్రిక వివాదం**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరిగే శ్రీ ద్రౌపది సమేత శ్రీ ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాలకు మున్సిపాలిటీ పారిశుధ్యం, తాగునీరు, రథోత్సవానికి రోడ్డు మరమ్మతులు, అమ్మవారికి చీరలు, పూజా సామాగ్రి వంటి అనేక సౌకర్యాలను అందిస్తున్నప్పటికీ, ఈసారి ఆలయ కమిటీ విడుదల చేసిన ఆహ్వాన పత్రికలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ పేర్లు లేకపోవడంతో వివాదం చెలరేగింది. పట్టణ ప్రథమ పౌరుడైన మున్సిపల్ చైర్మన్ ఏ.హరి మాట్లాడుతూ "మున్సిపాలిటీ ప్రతి సంవత్సరం తిరునాళ్ల కోసం విశేష ఏర్పాట్లు చేస్తోంది. అలాంటప్పుడు చైర్మన్, కమిషనర్ పేర్లను ఆహ్వాన పత్రికలో పొందుపరచకపోవడం రాజకీయ ప్రేరేపిత చర్య" అని మండిపడ్డారు. ఈ ఘటనపై టిడిపి కౌన్సిలర్ గాలి జీవరత్నం నాయుడు స్పందిస్తూ, "ఆహ్వాన పత్రికలో ఈ తప్పిదం జరిగినది నిజమే. ఆలయ కమిటీ దృష్టికి తీసుకెళ్లి, ఇకపై ఇలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ హరి అధ్యక్షతన జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యలు, కాలువ ఆక్రమణలు, అనేక సమస్యలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి.జయప్రకాశ్, డి.శంకర్, కౌన్సిలర్లు, మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించండి

**- తిరుపతి జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే బొజ్జల**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా కలెక్టర్ ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు గురించి చర్చించి నిధులు మంజూరు చేయాలని కోరారు. రాబోయే వర్షాకాలంలో ముందస్తుగా చేయవలసిన పనులు గురించి చర్చించి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం... ఆదమరిస్తే అంతే

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని నక్కబండ గ్రామంలో ప్రధాన వీధి మధ్యలో ట్రాన్స్ఫార్మర్ కింద వైర్లు భూమిని తాకుతున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చుట్టుపక్కల కుటుంబాల వారు బుధవారం విలేకరితో వాపోయారు. వారు మాట్లాడుతూ వర్షం పడిందంటే వర్షపు నీరు ట్రాన్స్ఫార్మర్ కింద భూమికి తాకుతున్న వైర్ల ను తాకుతూ రోడ్డుమీద ప్రవహిస్తుందన్నారు అలాగే రోడ్డుమీద పిల్లలు విద్యార్థులు వాహన చోదకులు నడుచుకుని ఈ వీధి గుండా కొన్ని వందల మంది వెళ్తుంటారని రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్ వైర్లు భూముకి తగులుతుండటంతో పిల్లలు ఎవరైనా తెలియక వైర్ ను ముట్టుకుంటే ఏమిటి పరిస్థితి అని చుట్టుపక్కల వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాన్స్ఫార్మర్ వైర్లను భూమికి తగలకుండా చేయాలని చుట్టుపక్కల కుటుంబాల వారు కోరుతున్నారు.



## సంక్షేమ హాస్టల్ల బాట పట్టిన వైకాపా

**- రాష్ట్ర వైకాపా విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్**



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంక్షేమ వసతి గృహాల బాట పట్టినట్లు ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఎస్సీ బాలికలు, బాలురు బిసి బాలుర వసతి గృహాల్లో పరిశీలించామని ఆయన వివరించారు. వసతి గృహాల్లో సమస్యలు ఏవైనా ఉంటే పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మంజునాథ్, బిసి నాయకులు గోపీనాథ్, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర ,విద్యార్థి నాయకులు మల్లికార్జున, గోవర్ధన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహం తనిఖీ

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండలంలోని దండికుప్పం సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఏపీఆర్ కుమార్ తనిఖీ చేసారు. వసతి గృహంలో జరుగుతున్న మరమ్మతు పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అల్పాహార, తాగునీటి నాణ్యతను పరిశీలించారు. వసతి గృహంలో వున్న సుమారు 60 మందికి దుప్పట్లు అవసరమని, అలాగే బోరు మరమ్మతులు చేయించాలని సంబంధిత సంక్షేమ వసతి గృహ అధికారి ఎంపీడీఓను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రవినాయక్, వసతి గృహ అధికారి సుధాకర్ పాల్గొన్నారు.



## కాజూరు చెరువు సుందరీకరణకు భూమి పూజ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగర పరిధి లోని కాజూరు చెరువులో ముళ్లకంపల తొలగింపు, సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ చేశారు. మంగళవారం ఉదయం చెరువు వద్ద ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద తదితరులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రాధాన్యతా కార్యక్రమంలో పనులు చేస్తున్నట్లు చెప్పారు. కాజూరు చెరువు, కట్ట సుందరీకరణ ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామన్నారు. ఐఓసిఎల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో శిల్పారామం, చిల్డ్రన్స్ పార్క్, ఫుడ్ కోర్ట్ వంటివి ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ప్రధాన రహదారుల విస్తరణ పనులు జరుగుతున్నాయని.. భవిష్యత్తులో చిత్తూరును మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ మురళీ కుమార్, డీఈ హీరాలాల్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కార్పొరేటర్ అశోక్, కాజూరు బాలాజీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక పురాభివృద్ధి సాధించాలని, వివిధ వృత్తి రంగాల్లో నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. గుడిపాల మండల సమైఖ్య ఆధ్వర్యంలో చిత్తూరు టీటీడీసీ నందు ఏర్పాటుచేసిన "కమ్యూనిటీ నిర్వహణ శిక్షణ కేంద్రం (సీఎంటీసీ)ని బుధవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. మేయర్ ఎస్ అముద, డీఆర్డీఏ పీడీ శ్రీదేవి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులు వివిధ వృత్తుల్లో నైపుణ్యాలు పెంచుకోవడానికి ఈ శిక్షణ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పీడీ శ్రీదేవి మాట్లాడుతూ సంఘాల, సంస్థల బలోపేతానికి, సంఘ సభ్యులకు నైపుణ్యాన్ని పెంపొందించుట సంఘం సభ్యులకు, నాయకురాళ్లకు వ ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ పథకాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ శాఖలకు వర్క్ షాపులు, శిక్షణకార్యక్రమాలు ఈ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని ఇతర మండల్లలోని సభ్యులకు వివిధ రకాల శిక్షణలు ఇచ్చి వారిని ఎంటర్ప్రెనురీస్ గా తయారు చేయడంలో భాగంగా పికెల్ తయారీ, టైలరింగ్, ఎంబ్రోయడారి, పుట్టగొడుగుల తయారీ, బ్యూటీషన్ మొదలగు వాటి తయారీపై శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో గుడిపాల ఎంపీటీసీ సభ్యులు గోళ్ళ హరి, ఐబీ డీపీఎం సునీత లక్ష్మి, జిల్లా సమైక్య అధ్యక్షులు ఎం.ప్రమీల, ఏపీఎం సుధారాణి, గుడిపాల వెలుగు సిబంది పాల్గొన్నారు.

## పౌరులు తమ హక్కులను పొందాలి

**- ఎవరినైనా కించపరిస్తే చర్యలు**
**- సివిల్ రైట్స్ అవగాహన సమావేశంలో తాసిల్దార్: ఉదయ్ సంతోష్**
**- పౌరులు తమ హక్కులను పొందాలి సిఐ సోమశేఖర్ రెడ్డి**



**వి.కోట, మేజర్‌న్యూస్:** సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని తాసిల్దార్ ఉదయ్ సంతోష్ అన్నారు. మండలంలోని గోనుమాకులపల్లి గ్రామ పంచాయతీ గోనుమాకునపల్లి గ్రామంలో బుధవారం సివిల్ రైట్స్ నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. ప్రతి నెలాఖరులో గ్రామాల్లో సివిల్స్ రైట్స్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పౌరుడూ సమానత్వంతో మెలగాలన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు స్నేహభావంతో ఉండాలని కోరారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో దళితులను పట్ల చిన్న చూపు చూడడం అదేవిధంగా హోటల్లో రెండు గ్లాసులు పద్ధతి పాటించడం, కులం పేరుతో దూషించడం ఇటువంటి కార్యక్రమాలకి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వర్, దళిత నాయకులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అమలుకు సీఎం చొరవ చూపాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ విభాగం ఇచ్చిన 57 మెమో ప్రకారం పాత పెన్షన్కు అన్ని విధాల అర్హులని పాత పెన్షన్ను కొనసాగించాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం (అపస్) అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి వెంకట సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారికి పాత పెన్షన్ అమలు చేయకపోవడం శోచనీయమని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణలో కూడా ఇదే కేటగిరికి చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని హైకోర్టు కూడా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికైనా ముఖ్యమంత్రివర్యులు వెంటనే స్పందించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు.

## హనుమంతు రెడ్డిని పరామర్శించిన కిషన్ చంద్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బిజెపి సీనియర్ నాయకులు బోడి రెడ్డి హనుమంతరెడ్డిని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ బుధవారం పరామర్శించారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలోని బిజెపి సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి నుండి కోలుకొని ఇంటికి వచ్చిన సమయంలో గురుసాల కిషన్ చంద్ తన అనుచరులతో కలిసి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, బూత్ కన్వీనర్ చిరంజీవి నాయుడు, సర్పంచ్ మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి, మనోహర్ నాయుడు, మురళి రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## కూటమిపాలనతో ప్రజలలో సంతోషం

**- చల్లా బాబుకి అడుగడుగునా మంగళ హారతులు**
**- ప్రజా మద్దతుతో మెరుగైన పాలన**
**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చల్లా..**

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వనమలదిన్నె పంచాయతీ గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు గ్రామస్తులు మహిళలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు ప్రతి ఇంటి దగ్గర గజమాలతో సత్కరించి మంగళ హారతులు పట్టారు వనమల దీన్ని గ్రామంలో మండల టిడిపి కార్యకర్తలతో పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని అప్పుల పాలైన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదన్న నమ్మకం వారిలో నెలకొందని ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందించిన తల్లికి వందనం ఉచిత సిలిండర్లు పింఛన్ల పెంపు తదిత పథకాలను గూర్చి గ్రామ ప్రజల కు తెలియజేయడంతో పాటు అర్హులకు సక్రమంగా పథకాలు చేరుతున్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాధవరెడ్డి జనసేన మండలాధ్యక్షుడు విరూపాక్షి సీనియర్ టిడిపి నాయకులు సివిరెడ్డి ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి యాదవ్ సింగల్ విండో చైర్మన్ పగడాల రమణ పోలీస్ గిరి శ్రీకాంత్ మహిళా అధ్యక్షురాలు కవిత క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ రాంబాబు వెంకట ముని యాదవ్ సయ్యద్ సుహెల్ బాషా షామీర్ ఇబ్రహీం మంగళం సోమశేఖర్ సలవారిపల్లి హరికృష్ణ రెడ్డి కంగా నెల్లూరు వెంకటరమణ చదల్ల వెంకటరెడ్డి ప్రసాద్ స్వామి వడ్డెర సంఘం సుబ్రహ్మణ్యం జనసేన నాయకులు జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ నరేష్ బొట్టు శీను నక్క బండ హరి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేరీ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని మేరీ అనాధ వృద్ధాశ్రమంలో బుధవారం వాకాడు కు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి మమత గ్రేస్ జన్మదిన సందర్భంగా ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ, పాస్టర్లు దయాకర్,షర్మిల తదితరులు పాల్గొన్నారు.



## క్షీరసముద్రంలో ఇసుక మాఫియా

### పగలు సరిహద్దు ప్రాంతాల్లో డంపింగ్..
### రాత్రి వేళలో తమిళనాడుకు షిఫ్టింగ్



**ఎస్ఆర్పురం, మేజర్‌న్యూస్:** పురం మండలం క్షిర సముద్రం గ్రామ పక్క న ఉన్న పెద్ద వంక లో జెసిబి సహాయం తో పెద్ద వంకను పూడ్చి రహదారి లాగా ఏర్పాటు చేసుకుని జెసిబి ద్వారా ట్రాక్టర్లకు ఇసుకను తరలిస్తున్నారు గ్రామస్తులు ప్రశ్నిస్తే ఇసుక మాఫియా బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు క్షిరసముద్రం పెద్ద వంక నుంచి జెసిబి సహాయంతో ట్రాక్టర్లకు ఇసుకను నింపి సరిహద్దు ప్రాంతాల్లో డంపింగ్ చేసే రాత్రి వేళల్లో తమిళనాడుకు తరలించి లక్షల రూపాయలకు అమ్ముకుంటు న్నారని సమాచారం... క్షిరసముద్రం సరిహద్దు ప్రాంతంలో సుమా రు 500 లోడ్ల ఇసుకను డప్పు చేసే దర్జాగా ఒక లోడ్ 3000 రూపాయలకు లోకల్లో అమ్ముతున్నారని స్థానికులు ఆరోపించారు ఈ ఇసుక మాఫియాను అడ్డుకునేవారు లేరా అంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు బుధవారం సాయంత్రం ఇసుక డంపింగ్, జెసిబినీ ఎస్ఐ సుమన్ సీజ్ చేసే సీజ్ చేసినట్లు తెలిపారు.

### ఆగస్టు 6న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో

## తులసి మహత్యం ఉత్సవం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో ఆగస్టు 6వ తేదీ తులసి మహత్యం ఉత్సవం ఘనంగా జరుగనుంది. స్వామివారికి తులసి దళం అత్యంత ప్రీతికరమైనది. శ్రావణ శుద్ధ ద్వాదశినాడు తులసి ఆవిర్భావం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామి వారు గరుడ వాహనాన్ని అధిరోహించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం ఉదయం 9.39 నుండి 10.30 గంటల వరకు బంగారు వాకిలి చెంత స్వామివారి ఆస్థానం ఘనంగా జరుగనుంది. ఇందులో అర్చకులు తులసి మహత్యం పురాణ పఠనం చేస్తారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు.

## 1నుంచి శ్రీవాణి దర్శనం ఏరోజుకారోజు



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆగస్టు 1వ తారీఖు నుండి15వ తారీఖు వరకు ఈ నూతన విధానం ప్రయోగాత్మకంగా అమలు. శ్రీవాణి దర్శన టికెట్లు ఆఫ్‌లైన్‌లో పొంది శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం వారి దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని గోకులం సమావేశ మందిరంలో ఆయన శ్రీవాణి దర్శనాలపై బుధవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత విధానం వలన సదరు శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా మూడు రోజుల సమయం పట్టే వారి సౌకర్యార్థమై ఏ రోజు కా రోజు టికెట్ జారీ మరియు దర్శనం కల్పించడం గురించి ప్రయోగాత్మకంగా ఆగస్టు 01 తారీఖు నుండి 15వ తారీఖు వరకు టీటీడీ అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 గంటల నుండి మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపకన టికెట్ల జారీ. టికెట్లను పొంన శ్రీవాణి భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు రిపోర్టింగ్ సమయం. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి దర్శన టికెట్లు కోటా ఉన్నంతవరకు జారీ. యథావిధిగా తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31వ తే వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతి. నవంబర్ 1వ తేదీ నుండి శ్రీవాణి టికెట్లను ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ టికెట్లు పొందిన భక్తులు సాయంత్రం 4:30 గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1 ద్వారా శ్రీవారి దర్శనానికి అనుమతి. భక్తులు ముందుగా కౌంటర్ల వద్దకు చేరుకుని తాము ఇబ్బంది పడకుండా ఉదయం 10 గంటలకు మాత్రమే తిరుమలలోని శ్రీవాణి టికెట్ జారీ చేయు ప్రదేశం వద్దకు చేరుకోవాలని మనవి. ఈ నూతన విధానం తో భక్తులు శీఘ్రంగా అనగా వచ్చిన రోజునే దర్శనం చేసుకునే వెసులుబాటుని గ్రహించగలరు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవోలు లోకనాథం, వెంకటయ్య, ట్రాన్స్ పోర్ట్ మరియు ఐటీ జీఎం శేషారెడ్డి, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఐటి డిప్యూటీ జి ఎం వెంకటేశ్వర్లు నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.


### జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|


## శ్రీవారి సేవలో గాలి జనార్ధన్ రెడ్డి, కన్నడ యువ హీరో కిరీటి



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గాలి జనార్దన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శన అనంతరం వీరికి ఆలయ రంగనాయక మంటపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కన్నడ యువ హీరో కిరీటి మాట్లాడుతూ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో జూనియర్ సినిమా పెద్ద హిట్ అయిందని సంతోషం వ్యక్తం చేశారు. సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. కన్నడలో పునీత్ రాజ్‌కుమార్, తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సినిమాలలోకి వచ్చినట్లు వెల్లడించారు.


### విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|




## ప్రశాంతంగా దుకాణాల వేలం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలకు కమిషనర్ ఎన్.మౌర్య సమక్షంలో బుధవారం బహిరంగ వేలం పాట ప్రశాంతంగా నిర్వహించారు. కరంబాడి మార్గంలోని వినాయక సాగర్ వద్ద గల దుకాణ సముదాయం, వినాయక సాగర్ పార్కింగ్, ప్రవేశ రుసుము, గేమ్ జోన్, లీలా మహల్ వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ లోని గదులు, ఇందిరా మైదానం లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లోని దుకాణాలకు, శ్రీనివాసం ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించారు. కాగా వినాయక సాగర్ పార్కింగ్, ప్రవేశ రుసుము, గేమ్ జోన్ వేలం వాయిదా పడింది. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లోని దుకాణాలకు, శ్రీనివాసం ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలకు, వైకుంఠపురం మార్కెట్ నందు గల దుకాణాలకు నిర్వహించిన వేలం లో ఎవ్వరూ పాల్గొనలేదు. ఈ బహిరంగ వేలం డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఆర్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.




# జీవశాస్త్రంపై ఆసక్తి పెంచాల్సిన అవసరం ఉంది : విసి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** భవిష్యత్ తరాలకు జీవశాస్త్రంపై ఆసక్తి పెంచేందుకు అధ్యాపకులు, మేధావులు చొరవ చూపాలని ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు సూచించారు. బుధవారం ఎస్వీయూ స్టూడెంట్స్ వెల్ఫేర్, సాంస్కృతిక వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో టీటీడీకి చెందిన ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో జీవశాస్త్రం, సవాళ్లు, అవకాశాలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆధునిక కాలంలో భౌతిక, రసాయన శాస్త్రాల వంటి మూల శాస్త్రాలపై విద్యార్థులకు ఆసక్తి పెంచేందుకు కృషి చేయాలన్నారు. జీవశాస్త్రం వంటి కోర్సులను విద్యార్థులు ఆసక్తితో చదవాల్సిన అవసరం ఉందని, అందులో ప్రావీణ్యం సాధించిన అభ్యర్థులకు ప్రపంచవ్యాప్తంగా మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్రెడ్డి, యూనివర్సిటీ ఆఫ్ మలేషియాకు చెందిన సీనియర్ అధ్యాపకులు డాక్టర్ మన్సూర్ ఇస్మాయిల్ షేక్, ఎస్వీయూ అధ్యాపకులు బీవీ మురళీధర్, డాక్టర్ ఎం వాణి, నిర్వాహకులు డాక్టర్ పత్తిపాటి వివేక్, సభ్యులు డాక్టర్ మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం రోజున మద్యపాన నిషేధం

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్ :** ఆగస్టు 27 వ తేదీ నవినాయక చవితిని పురస్కరించుకుని తేదీ 31.08.2025 న నిమజ్జనం రోజున నగరంలో మద్యపాన నిషేధం , మద్యం షాపుల నియంత్రణ చేయాలని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ.. గడచిన 24 సం?లుగా ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి పట్టణంలో దేశంలోని ప్రధాన నగరాలకు సమానంగా వినాయక చవితి ఉత్సవాలను సామూహిక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలను, ప్రశాంతముగా, క్రమశిక్షణతో, నిర్విఘ్నంగా నిర్వహించుకొనుచున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది 27.08.2025 న వినాయక చవితిని పురష్కరించుకొని తిరుపతి నగరంలో చుట్టుప్రక్కల సుమారు 1000 గణేశ ప్రతిమలను ప్రతిష్టించి వేడుకగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం 5వ రోజు అనగా 31.08.2025 తేదీన ఊరేగింపులు జరిపి సామూహికంగా వినాయక సాగర్, చెన్నాయగుంట చెరువు, దామినేడు చెరువు, గొల్లపల్లి నందు వినాయక ప్రతిమలను నిమజ్జనము చేయనున్నామని తెలిపారు. ఇందుకోసం లైటింగ్, బారికేడింగ్, ప్రథమ చికిత్స, పోలీసు బందోబస్తు, తదితరములకు తగు ఆదేశములు జారీ చేయగలరని కలెక్టర్ ను కోరారు. తిరుపతి నగరానికి వున్న ప్రత్యేకత దృష్ట్యా, సుమారు 30వేల మంది పాల్గొనే అవకాశం ఉందని, సామూహిక నిమజ్జనం కొరకు 31.08.2025న తిరుపతి నగర పరిధిలో మద్యం షాపులు నియంత్రణ / మూసివేయించేందుకు టపాకాయలు నిషేదము, తగిన ఉత్తర్వులు మంజూరు చేయాలని ఉత్సవ కమిటి తరపున కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్.సి.మునికృష్ణ , కరాటే శ్రీనివాస్, ఆకుల సతీష్, గుండాల గోపి, చెన్నం నవీన్ , పార్థు, రెడ్డి బాబు, ఆనంద్, వాసు, భాస్కర్ నాయుడు,సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

### మహాత్మా పూలే సేన రాష్ట్ర అధ్యక్షులుగా

# పి.బి.బాలసుబ్రమణ్యం



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మహాత్మా పూలే సేన రాష్ట్ర అధ్యక్షులుగా చిత్తూరు జిల్లా పలమనేరు చెందిన పి.బి.బాలసుబ్రహ్మణ్యం ఎన్నుకున్నట్లు పూలే సేన జాతీయ అధ్యక్షులు మన్నేపల్లి నాగేశ్వరరావు ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని పంపారు. మహాత్మ పూలే సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండు పర్యాయలు పనిచేసిన అనుభవమున్న బాలసుబ్రమణ్యం రాష్ట్ర అధ్యక్షుడు పదవికి ఎన్నిక చేశామన్నారు. ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ... బీసీల సమస్యల పరిష్కారంకు తన వంతు కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు పెట్టిన జాతీయ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ

**పలమనేరు, మేజర్ న్యూస్:** కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం దర్శించుకున్న పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ, శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, స్వర్గీయ పునీత్ రాజ్ కుమార్, సతీమణి అశ్విని రాజ్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు.



# సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు కల్పించారా?

### కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించరా అని వైయస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త భూమన అవని రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి సంక్షేమ బాటలో కార్యక్రమంలో భాగంగా మూడవరోజు బుధవారం జూ పార్కు రోడ్డులోని జ్యోతిరావు పూలే ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్ ను వైఎస్ ఆర్సిపి విద్యార్థి విభాగం తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్ సందర్శించి విద్యార్థులతో అక్కడ ఉన్న సమస్యలను ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి సంక్షేమ హాస్టల్లో నమ్మలేని నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. విద్యార్థుల పట్ల సంక్షేమ హాస్టల్లో శాపంగా మారాయని విమర్శించారు. సంక్షేమ హాస్టల్ భవనాలో కనీస మరుగుదొడ్లు, పడుకునే గదుల్లో సౌకర్యాలు లేని దయనీయంగా మారాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జన హృదయనేత జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు కరోనా సంక్షోభం పోగా మూడేళ్లలో ఒక్క విద్యా వ్యవస్థ లోనే సమూలమైన శాశ్వత మార్పు నాడు నేడు ద్వారా తీసుకొచ్చారన్నారు. 42 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రిగా గొప్పలు చెప్పుకునే నారా చంద్రబాబు నాయుడు అధికారులకు వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలు సంక్షేమ హాస్టల్ ఎందుకు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంపై మండిపడ్డారు. హరి ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు, అలాగే దుప్పట్లు ట్రంకు పెట్టెలు అందజేశారని, కానీ కోటమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాస్మెటిక్ చార్జీలు కానీ దుప్పట్లు పెట్టెలు ఇంతవరకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అంటే అంత చులకన అని కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు ముని, ప్రణదీప్, హేమంత్, మహేష్, భరత్, భాను, గౌతమ్, సాయి పాల్గొన్నారు.



### మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు

# ఎన్డీఏ అక్రిడిటేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు 2028వ సంవత్సరం వరకు నేషనల్ బోర్డు అక్రిడిటేషన్ (ఎన్బీఏ) గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా టిటిడి ఈవో శ్యామలరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతమ్మ, అధ్యాపకులు, సిబ్బంది సమిష్టి కృషితో నేషనల్ బోర్డ్ అక్రెడిటేషన్ గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో మరింతగా శ్రమించి జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని, మరింత నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. గత నెలలో న్యూఢిల్లీ నుండి విచ్చేసిన ఎన్బీఏ నిపుణుల బృందం కళాశాలలోని ప్రయోగశాలలు, అధ్యాపకులు, సిబ్బంది వివరాలు, రికార్డులు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కళాశాలలో బోధన, ల్యాబ్స్, లైబ్రరీ, తదితర అంశాలపై విద్యార్థుల నుంచి ఫీడ్బ్యాక్ సేకరించారు. నేషనల్ బోర్డ్ నిబంధనల మేరకు పాలిటెక్నిక్ కళాశాలను నిర్వహిస్తుండడంతో ఎన్బీఏ గుర్తింపు ఇచ్చారు.

## ఆగష్టు 16న తిరుచానూరు శ్రీకృష్ణస్వామి ఆలయంలో గోకులాష్టమి

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణస్వామి ఆలయంలో ఆగష్టు 16వ తేదీన గోకులాష్టమి పర్వదినాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. గోకులాష్టమి రోజున ఉదయం శ్రీకృష్ణస్వామి మూలవర్లకు అభిషేకం, అర్చన నిర్వహిస్తారు. శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీ కృష్ణ స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సాయంత్రం స్వామివారికి ఊంజల్సేవ జరుగనుంది. రాత్రి 7 నుండి 8.15 గంటల వరకు స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి కటాక్షించనున్నారు. అనంతరం రాత్రి 8.30 నుండి 9 గంటల వరకు గోపూజ, గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. అదేవిధంగా ఆగష్టు 17న ఉట్లోత్సవంను పురస్కరించుకొని మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం, తరువాత ఊంజల్సేవ జరుగనుంది. సాయంత్రం 6.15 నుండి రాత్రి 7.30 గంటల వరకు స్వామివారికి ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. ఈ కారణంగా ఆగష్టు 16న ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవను టీటీడీ రద్దు చేసింది.

# మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మహేష్ ఏకగ్రీవ ఎన్నిక



**పుత్తూరు, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శిగా డి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పుత్తూరు అంబేద్కర్ భవనం నందు ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఐ పుత్తూరు మండల నూతన కమిటీని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పుత్తూరు మండలం కార్యదర్శిగా డి మహేష్ ను రెండవసారి ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా 13 మందిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డి. మహేష్ మాట్లాడుతూ మండల కార్యదర్శిగా రెండవసారి నన్ను ఎన్నుకున్న జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి విప్లవ అభినందనలు తెలియజేస్తూ మండలంలో పేదలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా పట్టణంలో మురికినీటి కాలువలకు రైల్వే అండర్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు భూమి కోసం పోరాటం చేస్తామని అన్నారు గాలేరు నగిరి, వేణుగోపాలపురం సాగర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని అన్నారు. టిట్కోఇల్లు ప్రతి లబ్ధిదారుకి చేరే వరకు పోరాటం చేస్తామని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అధికారంలో ఉన్న తెలియజేసి పార్టీ ఎన్నికలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు విద్యార్థి రుత్విక్ ఫ్యాన్ వితరణ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** విజయపురం మండలం శ్రీహరిపురం ఆదర్శ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న రుత్విక్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు ఫ్యాన్‌ను వితరణగా విద్యార్థి తల్లిదండ్రులు చాందిని, లోకేష్ అందచేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే దాతృత్వం అలవార్చుకోవాలని పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, గ్రామస్తులు జ్యోతిలక్ష్మి సురేష్, ఆనంద్, ఆముద, సుజాత, గంగోత్రి, మునెమ్మ పాల్గొన్నారు.



## టీడీపీ ప్రభుత్వంతోనే సుపరిపాలన

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రంలో పరిపాలన సాధ్యమని టిఎన్టియుసి మండల అధ్యక్షుడు సోమరాయులున్నారు బుధవారం బొప్పరాజు పల్లి గ్రామంలో చిప్పరి పాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం అభివృద్ధి సమానంగా అందజేయడమే ప్రభుత్వ చేయమన్నారు. మన ఎమ్మెల్యే పులివర్తి నాని సారధ్యంలో చంద్రగిరి నియోజకవర్గం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఉన్న తీర్చిదిద్ది అభివృద్ధిని చేసి చూపిస్తున్న మన నాయకుడిని ఆదరిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్ సిద్ది యాదవ్ సిద్దయ్య పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన సింగిల్‌విండో చైర్మన్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని గంగవరం మండల సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు బుధవారం కలసి సన్మానించారు. గంగవరం మండల సింగిల్ విండో చైర్మన్‌గా నియమితులైన ప్రసాద్ నాయుడు, డైరెక్టర్లు పత్తికొండ హరిబాబు, శివరాంరెడ్డిలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలసి సన్మానించారు. తమపై నమ్మకంతో సింగిల్‌విండో పదవులు ఇచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని రైతుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మురళీ, ఆనంద్, గిరిధర్ గోపాల్, యుగంధర్, బాలాజీ పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గుంటూరుకు చెందిన సూర్యచంద్రేశ్వరానంద స్వామి బుధవారం ఉదయం బీవీ రెడ్డి కాలనీలోని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గృహానికి విచ్చేశారు. ఎమ్మెల్యే గృహంలోని రాజ రాజేశ్వరీ దేవి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సూర్యచంద్రేశ్వరానంద స్వామిని పూలమాలతో ఘనంగా సత్కరించారు. పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గురజాల జీవన్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## పులివర్తి లక్ష్మీ భారతి కర్మక్రియలలో ఎస్వీవి దిలీప్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్సివి.నాయుడు తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ టిడిపి యువ నాయకులు ఎస్సివి దిలీప్ పాల్గొన్నారు. బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే నాని తల్లి లక్ష్మీ భారతి కర్మ క్రియల కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి, వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన పెరగాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** చావలి సునీల్ కుమార్ ఆర్‌టిఐ కమిషనర్ అమరావతి వారి ఆదేశాల మేరకు పలమనేరు మండలం (ఆర్) నాకు చెందిన అందరూ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు పిడి డిఆర్‌డిఎ చిత్తూరు వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం2005పై సవివరంగా అవగాహన సదస్సు జరిగినది.



## విద్యాశాఖ అధికారిగా గాజులు నాగేశ్వరరావు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన ఎస్టీయూ రాష్ట్ర నాయకులు గాజులు నాగేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి-1, బాలాయపల్లి మండలంగా పదవీ బాధ్యతలు స్వీకరించబోతుండడంతో కార్వేటినగరం మండల ఎస్టియు నాయకులు గోపీనాథ్ అమీర్ ఖాన్ మురహరి వెంకటేశం అభినందనలు తెలిపారు.

# నాడు జగన్ రెడ్డి పడగొడితే.. నేడు చంద్రబాబు నిర్మిస్తున్నారు

**అభివృద్ధి అజెండాగా చంద్రబాబు సింగపూర్ పర్యటన**

**టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** పడగొట్టడం అంటే ఏమిటో ఐదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి చూపించారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం.. సీఎంగా చంద్రబాబు నిలబెట్టడం అంటే ఏంటో చూపిస్తున్నారు అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. పడగొట్టడం.. కూలగొట్టడం చాలా ఈజీ.. కానీ నిలబెట్టడం.. నిర్మాణం చేయడం అంటే చాలా కష్టంతో కూడుకున్న వ్యవహారంగా ఉంటుంది. నిలబెట్టాలన్నా.. నిర్మాణం చేయాలన్నా అది చంద్రబాబుతోనే సాధ్యం అని మరోసారి సింగపూర్ టూర్ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ క్లారిటీ వచ్చింది.రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే కాదు.. విదేశాల్లో పడిపోయిన ఆంధ్రప్రదేశ్ బ్రాండు ను తిరిగి పునరుద్ధరించే దిశగా చంద్రబాబు చేపడుతోన్న సింగపూర్ టూర్ విజయవంతంగా నడుస్తోంది.గతంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాల గురించి వాళ్లూ.. వీళ్లూ చెప్పడం కాదు.. ఏకంగా సింగపూర్ దేశానికి చెందిన కీలక మంత్రే చెప్పారంటే నాటి వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలు ఎల్లలు దాటి వెళ్లాయని అర్థమవుతోంది. సింగపూర్ దేశ వాణిజ్య మంత్రి చేసిన ట్వీట్ చూస్తే.. వైసీపీ విధ్వంస విధానాలు ఏ స్థాయికి వెళ్లాయో అర్థమవుతుంది."వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. వ్యవసాయం, రెన్యువబుల్ ఎనర్జీ, పోర్ట్సు, డిజిటల్ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి సింగపూర్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇప్పటికే కొన్ని కార్యకలాపాలు మొదలయ్యాయి. 2014-19లో ఏపీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాం. 2019లో ప్రభుత్వం మారాక (వైసీపీవచ్చాక) ప్రాజెక్టులు రద్దు చేయడంతో వెనక్కి పోయాం. చంద్రబాబునాయుడు పై విశ్వాసంతో ఏపీలో భాగస్వామ్యం కొనసాగించేందుకు మేం మళ్లీ ముందుకు వచ్చాం.ఇది సింగపూర్ వాణిజ్య శాఖ మంత్రి టాన్సీ లెంగ్ చేసిన ప్రకటనతో క్లారిటీ వచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సుస్థిర పాలన, పారదర్శక విధానాలు,పాలసీలు, సమర్థ నాయకత్వం చూసి సింగపూర్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తామని స్పష్టంగా చెప్పింది. కలిసి పని చేస్తామని ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. స్వర్ణాంధ్ర విజన్ 2047, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ ఎంటర్ప్రెన్యూవర్ డెవలప్మెంట్ పాలసీ 4.0, డ్రోన్, ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ, ఐటీ అండ్ గ్లోబల్ కాపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0, టూరిజం వంటి 23 పాలసీలు, పరిశ్రమలనిర్మాణాలకు శరవేగంగా అనుమతులు ఇవ్వడంపై జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలు రాష్ట్రంలో మొదలు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఆసియాలో అతిపెద్ద రిటైల్ మార్కెట్ ఉండి లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థ లులుగ్రూపు భూములు కేటాయించడం నేరమా? 2014-19 మధ్య లులూ గ్రూప్కు విశాఖలో జరిపిన భూకేటాయింపులను వైసీపీ అధికారంలోకి రాగానే రద్దు చేయడంతో తెలంగాణాకు తరలిపోవడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వ ఆహ్వానంతో తిరిగి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు.ఎకరా రూ.99 పైసలకే ఉర్సా సంస్థకు మేము భూ కేటాయించామని జగన్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణను నిరూపించమని నారా లోకేష్ సవాల్ చేస్తే అడ్రస్ లేకుండా పారిపోయారన్నారు.

## ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాలలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ సింగ్ అండ్ మోనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు రాపూరి ప్రసాద్ బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ను కలసి ప్రస్తుత విద్యా సంవత్సరానికి హాస్టల్ సీట్లు పెంచి అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు అందించాలని విజ్ఞప్తి చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే నిరుపేద విద్యార్థులకు వసతి కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యార్థి నాయకులు మాల మహానాడు అధ్యక్షులు కల్లూరు చంగయ్య, మాదిగ జన సైన్యం మాజీ విద్యార్థి నాయకుడు సుధాకర్ మాదిగ, భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు యుగంధర్, ప్రభు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ఎస్వీయూ మహిళా అధ్యయన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ప్రగతి సంస్థ డైరెక్టర్ కేవీ రమణ, మహిళా డీఎస్పీ శ్రీలత, ప్రొఫెసర్ డి.సాయి సుజాత, ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీసీపీఓ శివశంకర్ పాల్గొన్నారు. వారు మట్లాడుతూ పిల్లలు, మహిళలు అక్రమ రవాణాలో చిక్కుకుని అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సమాజంలో జరుగుతున్నటువంటి దురాచారాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మానవ అక్రమ రవాణా వల్ల కలిగే నష్టాలు, మరియు అక్రమ రవాణాకు పాల్పడే వారికి విధించే కఠిన శిక్షల గురించి వివరించారు. సైబర్ నేరగాలని తప్పించుకోవడానికి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సమాచారం అందించాలని తెలియజేశారు. అక్రమ రవాణాకు సంబంధించి ప్రజలను చైతన్య వంతులను చేసే సమాచారంతో బ్రౌచర్ను ఆవిష్కరించారు.



# ఎస్ఆర్ కళాశాల అక్రమాలను నియంత్రించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీనివాసపురంలోని ఎస్ఆర్ కళాశాల అక్రమాలకు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్ఓ రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మట్లాడుతూ ఎస్ఆర్ కళాశాలలో ప్రవేశాలకు ముందు మెరిట్ 500 మార్కుల నుంచి 600 లోపు వచ్చిన విద్యార్థులకు ప్యాకేజీ పేరుతో చేర్చుకొని రూ.50 వేలు మాత్రమే ఫీజు చెల్లించాలని తల్లిదండ్రులకు చెప్పారు. కానీ ప్రవేశాలు పొందిన అనంతరం అదనంగా 20వేలు కట్టించుకొని మొత్తం రూ.70వేలు కట్టి మోస పోయామని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. పూర్తి ఫీజు చెల్లిస్తే గాని టీసీలు ఇవ్వమని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఆర్ కళాశాల అనుమతులు తక్షణం రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు



అక్బర్, కార్యదర్శి రవి, నగర కార్యదర్శి తేజ, ఎస్ఎస్యూ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజ పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజ సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డి.స్వాతికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మహిళా వర్సిటీ ఇంగ్లీష్ విభాగం పరిశోధక విద్యార్థిని డి.స్వాతికి డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆచార్య హరి పద్మ రాణి మార్గదర్శకత్వంలో 'ట్రాన్సలేటింగ్ ది 1960 '%0% తెలుగు నావెల్ రేపటి వెలుగు ఇన్ టు ఇంగ్లీష్ - ఏ స్టడీ ఆఫ్ ది చలేంజెస్' అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎక్సమినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు.

## ముగిసిన రెండవ విడత వెన్‌ఆప్షన్ల ప్రక్రియ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇంజనీరింగ్ ప్రవేశాలలో భాగంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు కొనసాగిన వెన్‌ఆప్షన్ల రెండవ విడత ప్రక్రియ బుధవారంతో ముగిసింది. శుక్రవారం వెన్‌ఆప్షన్ల మార్పుకు అవకాశం ఇస్తూ 4వ తేదీన రెండవ విడత సీట్ల కేటాయింపు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## మాజీ శాసనసభ్యులు పి చెంచు రెడ్డిని వైసీపీ నేతలు పరామర్శ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు టీ చెంచురెడ్డి అనారోగ్యంతో తిరుపతి సంకల్ప హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. వారిని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించారు. డాక్టర్లను చెంచు రెడ్డి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్‌సిపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ మృతి



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ (35) అనారోగ్యం కారణంగా మరణించారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్ద ఎల్లకుంటకు చెందిన శివకుమార్ మాల మహానాడు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేశారు. దీంతో మండలం తో పాటు జిల్లాలో ఆయనకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ఈ ఆయన కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధిన పడ్డారు. వ్యాధి తీవ్ర రూపం దాల్చడంతో శివకుమార్ తన నివాసంలో మృతి చెందారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు యమల సుదర్శనం, పలు కుల సంఘాల నాయకులు ,ప్రముఖ పారిశ్రామికవేత్తలు, రాజకీయ ప్రముఖులు శివ కుమార్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** నూతన వధూవరులను మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. పులిచెర్ల మండలం, 106 రామిరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీ, చెరువు ముందర పల్లి కి చెందిన అరవ వెంకటరమణా రెడ్డి కుమార్తె ఎ. పూర్ణ రెడ్డి, చిన్నగొట్టిగల్లు మండలం, జంగావాండ్ల పల్లి గ్రామపంచాయతీ, చినిగే పల్లి , తిప్పి రెడ్డి గారి పల్లికి చెందిన వై. వెంకటరమణా రెడ్డి కుమారుడు వై.మురళీధర్ రెడ్డి వివాహం రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీలోని వివిఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పులిచెర్ల మండల నాయకులు ఎంపిటీసీ లోకనాథ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి, చంద్రా రెడ్డి, చెంచురెడ్డి, ఆనంద్ రెడ్డి, కార్యదర్శి ఖాదర్ వల్లి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రొంపిచెర్ల మండల వైఎస్ ఆర్సీపీ నాయకులు కరీ ముల్లా, మహబూబ్ బాషా, మంజూర్, ఐడియా కాలేషా , బావాజి సాహెబ్, నిజాముద్దీన్, ఖలీల్, శ్రీకాంత్, నసురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ ఉద్యమ నేత అభినయ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ఉద్యమ బాటపడుతున్న యువ నాయకుడు అభినయ్ రెడ్డి అని ఎస్వియూ అధ్యక్షులు వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ తెలిపారు. వైఎస్ఆర్సిపి తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినాయక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో నగరంలో రోడ్లను చేపట్టి సుందరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల గొంతు గా మారిన నాయకుడు అభినయ్ రెడ్డి నిండు నూరేళ్ళు శ్రీవారి ఆశీస్సులతో వర్ధిల్లాలని ఆకాంపించారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ రెడ్డిని ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నం ప్రేమ్ కుమార్ ఎస్వియూ అధ్యక్షులు వైయస్సార్ విద్యార్థి విభాగం విద్యార్థి నాయకులు ముని, మహేష్, సాయి, హేమంత్, పవన్, వెంకీ, లిఖిత్, బోస్ ప్రణదీప్ పాల్గొన్నారు.

## పీ4 సర్వే పై మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వాకాడు మండలంలో ఎంపీడీవో శ్రీనివాసులు గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వర్ణాంధ్ర ఏ2047 లో భాగంగా పి ఫోర్ సర్వే యొక్క స్థితిని గురించి చర్చించుకోవడం జరిగింది. తిరుపతి జిల్లా గౌరవ కలెక్టర్ గారు మన మండలానికి



మొత్తం 1979 పేదలని గుర్తించి దానిలో 1548 మందిని లక్ష్యంగా చేసుకొని దత్తత కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిందిగా తెలియచెప్పి ఉన్నారు. ఇప్పటివరకు మండలంలో ఉండేటటువంటి ఉన్నత కుటుంబాలలో(మార్గదర్శి) 97 మందిని గుర్తించి వారికి 641(బంగారు కుటుంబాలు) మందిని అటాచ్ చేయడం జరిగింది అని ఈ సమావేశ%శ% సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేయడం జరిగింది. ఎంపీడీవో గారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ వారి వారి పంచాయతీలో ఉన్న మార్గదర్శులను (ప్రవాస భారతీయులు,ఆక్వా కల్చర్ కు సంబంధించిన వారు, భూస్వాములు) గుర్తించి ఈ కార్యక్రమాన్ని గురించి వివరించి కదుపేదలని దత్తత తీసుకొని పేదరికం లేని సమాజం కోసం పాటుపడాలని సూచించారు. మరియు ఈ కార్యక్రమంలో జనాభా తరుగుదల విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సర్వేలో ప్రజలను వారి వారి అభిప్రాయాలు తెలియచెప్పే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## శవాలను పూడ్చడానికి స్మశానం ఏర్పాటు చేయండి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలోని మోటు మల్లెల గ్రామపంచాయతీ నగిరి దళితవాడలో శవాలు పూడ్చడానికి స్మశానం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ అమరనాథ్ ను దళితులు కోరారు. బుధవారం నగిరి దళితవాడ లో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మృతి చెందితే పూడ్చడానికి భూమి లేని వారు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. అలాగే గ్రామంలో మురికి నీటి కాలువలను కూడా నిర్మించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పేద దిబ్బలు ఎక్కడ బడితే అక్కడ వేశారని, వీటి వలన జబ్బులు వస్తాయని వాటిని తొలగించాలని సూచించారు. గ్రామంలో మురికి నీటి కాలువలను నిర్మించేందుకు, స్మశానం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి, ఏపీవో బాలమురళి, హౌసింగ్ ఏఈ యోగానంద్, ఉద్యానవన శాఖ అధికారిని సంతోషి కుమారి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వీఆర్వో దామోదర్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్నోవేషన్ సెంటర్ కు నిధులు విడుదల




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన విభాగం తలపెట్టిన ఎంఎస్‌ఎంఈఎస్ పథకం కింద 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టెక్నోప్రెన్యూర్ ప్రమోషన్ ప్రోగ్రాం అవుట్రీచ్ కమ్ క్లస్టర్ ఇన్నోవేషన్ సెంటర్ కు వార్షిక నిధులు మహిళా వర్సిటీ విడుదల చేశారు. ఈ ప్రాధాన్యత గల మద్దతును విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ అభినందించారు. ఈ సందర్భంగా కొత్తగా ఆవిష్కరణలతో కూడిన భావనలు కలిగిన భారతీయ పౌరుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోందన్నారు. పథకం కింద ఆవిష్కరణలో ఉండే ఆలోచన పరిపక్వత సామర్థ్యం ఆధారంగా రూ.2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని న్యూ ఢిల్లీ అందిస్తుందని తెలియజేశారు. ఈ విషయాన్ని సమన్వయ కర్త ప్రొఫెసర్ పి.జోష్నా సహ సమన్వయ కర్త ప్రొఫెసర్ డి.సుజాత తెలిపారు. పథకంకు సంబంధించిన పూర్తి వివరాలు మహిళా వర్సిటీ వెబ్సైట్ లో లభిస్తాయని తెలియజేశారు.